విలేకరులు కావలెను
తేజ దినపత్రికకు
కరీంనగర్ ఉమ్మడి జిల్లాలోని
మల్యాల, కొడిమ్యాల, బోయినపల్లి ,
చిరుమామిడి, సుల్తానాబాద్
వరంగల్, ఖమ్మం జిల్లాల్లోని..
ములుగు, భద్రాచలం, వైరా, ఖమ్మం, భూపాలపల్లి, కాటారం, వరంగల్,
మహబూబాబాద్, పరకాల మండలాలకు విలేకరులు కావలెను
సెల్ 90006 88122

తెలంగాణ తేజ
ప్రాంతీయం
కరీంనగర్ ○ వరంగల్ ○ నిజామాబాద్
ఆదిలాబాద్ ○ ఖమ్మం ○ మెదక్
మహబూబ్‌నగర్ ○ నల్లగొండ
గురువారం 19-06-2025 పేజీలు : 8 Follow :www.telanganateja.com

పెద్దపల్లి : స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూల్ ఈ నెలాఖరు వరకు విడుదలయ్యే అవకాశాలు ఉండడంతో పల్లెల్లో రాజకీయ సందడి నెలకొన్నది. వివిధ రాజకీయ పక్షాలకు చెందిన నాయకులు అందుకు తగ్గట్లు ఏర్పాట్లు చేసుకుంటున్నారు. వివిధ వర్గాల ప్రజలను, కుల సంఘాల నాయకులను కలుస్తూ తమకు మద్దతు ఇవ్వాలని అడుగుతున్నారు. గత ఏడాదిన్నరగా స్థానిక సంస్థల ఎన్నికలు ఇప్పుడు, అప్పుడు అంటూ ఊరిస్తూ వస్తుండడంతో అధికార కాంగ్రెస్ పార్టీకి చెందిన నాయకులతో పాటు ప్రతిపక్ష పార్టీలకు చెందిన నాయకులు ఎదురుచూస్తున్నారు.

గ్రామ పంచాయతీ పాలక వర్గాల గడువు గత ఏడాది ఫిబ్రవరి రెండవ తేదీతో ముగిసింది. జిల్లా, మండల పరిషత్ పాలక వర్గాల పదవీకాలం గత ఏడాది జూలైలో ముగిసింది. అలాగే మున్సిపల్ పాలకవర్గాల పదవీ కాలం ఈ ఏడాది జనవరి నెలాఖరులో ముగిసింది. ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల పాలక వర్గాల గడువు ఫిబ్రవరిలో ముగియగా వారి పదవీ కాలాన్ని ప్రభుత్వం ఆరు నెలల వరకు పొడిగించింది. 2023 నవంబర్‌లో జరిగిన రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా అధికార కాంగ్రెస్ పార్టీ తమ అధికారంలోకి వస్తే స్థానిక సంస్థల ఎన్నికల్లో, ఉద్యోగ, విద్యా పరంగా బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని హామీ ఇచ్చింది. ఆ మేరకు అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం 2024 ఫిబ్రవరిలో గ్రామ పంచాయతీలు, ఆ తర్వాత మండల, జిల్లా పరిషత్, మున్సిపల్ ఎన్నికలను సకాలంలో నిర్వహించ లేదు. అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీ మేరకు బీసీలకు స్థానిక సంస్థలతో పాటు, ఉద్యోగ, విద్యా పరంగా 42 శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు స్థానిక సంస్థల్లో ఎన్నికలు నిర్వహించకుండా ప్రత్యేక అధికారుల పాలనను తీసుకువచ్చింది.



# పల్లెల్లో స్థానిక సందడి

## అక్రమంగా అరెస్టులు చేయడం అప్రజాస్వామికం

**పౌర హక్కుల సంఘం నాయకులను బేషరత్తుగా విడుదల చేయాలి**

**పౌరహక్కుల సంఘం ఉమ్మడి కరీంనగర్ జిల్లా కమిటీ అధ్యక్షుడు బొంకూరి లక్ష్మణ్, ప్రధాన కార్యదర్శి బొడ్డుపల్లి రవి**



**ఎన్టిపిసి , జూన్ 18:**
నిజ నిర్ధారణను వెళ్తున్న పౌర హక్కుల సంఘం రాష్ట్ర నాయకులను పోలీసులు అడ్డుకొని అక్రమంగా అరెస్టులు చేయడం అప్రజాస్వామికం అని పౌరహక్కుల సంఘం ఉమ్మడి కరీంనగర్ జిల్లా కమిటీ అధ్యక్షుడు బొంకూరి లక్ష్మణ్, ప్రధాన కార్యదర్శి బొడ్డుపల్లి రవి లు ఆరోపించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాజ్యాంగ పరిధిలో పని చేయాల్సి ఉండగా ప్రజా ఆమోదం లేకుండ ఇథనాల్ ఫ్యాక్టరీ ఏర్పాటు కోసం ప్రయత్నం చేయగా పెద్ద దన్వాడ ప్రజలు పెద్ద ఎత్తున పోరాటం నిర్వహించడంతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పెద్ద దన్వాడ ప్రజలపై అక్రమ కేసులు నమోదు చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. పౌర హక్కుల సంఘం ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాకమిటీ తెలంగాణ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో నిజనిర్ధారణ కు వెళ్తున్న వారిని పోలీసులు అక్రమంగా అదుపులోకి తీసుకోవడాన్ని పౌరహక్కుల సంఘం ఉమ్మడి కరీంనగర్ జిల్లా కమిటీ తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు . అదుపులోకి తీసుకున్న వారిని దేశరత్తుగా విడుదల చేయాలని డిమాండ్ చేశారు నిజనిర్ధారణ కు అవకాశం కల్పించి ప్రజాస్వామ్య హక్కులను కాపాడే విధంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వ్యవహరించాలని కోరారు.

## నిర్వాసితులతో అధికారుల తీరు సరికాదు

**వేములవాడ, జూన్ 18 :**
ప్రత్యర్థి దేశాలతో యుద్ధం చేసే సమయంలో వ్యవహరించే విధంగానే వేములవా డ ప్రధాన రహదారి విస్తరణ నిర్వాసితులతో అధికారులు వ్యవహరిస్తున్నారని బీఆర్ఎస్ వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు ఆగ్రహం వ్యక్తం చేశారు. బుధవారం నాడు వేములవాడలోని తన క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో లక్ష్మీనరసింహారావు మాట్లాడు తూ రోడ్డు వెడల్పు నిర్వాసితులతో అధికారులు వ్యవహరించిన తీరు పట్ల ఆయన తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. రోడ్డు వెడల్పు లో భాగంగా ఇండ్లు, భవనాలు కోల్పోతున్న నిర్వాసితులకు తగి న పరిహారం అందించకుండానే, వారికి తగినంత సమయం ఇవ్వకుండానే తెల్లవారుజామునే ప్రొక్రెయిన్లతో వచ్చి కూల్చివేతలు ప్రారంభించడం ఎంతవరకు సమంజసమని ఆయన ప్రశ్నించారు. ఇళ్లలోని సామగ్రిని తరలించక ముందే వందలాది మంది పోలీసులతో వచ్చి బలవంతంగా ఇళ్లు కూల్చివేయాల్సినంత అవసరం ఏం వచ్చిందని నిలదీశారు.

## ఎమ్మెల్యే పదవికి అనర్హుడు కౌశిక్ రెడ్డి..ప్రణవ్

- ఎమ్మెల్యే పదవి అడ్డుపెట్టుకొని అరాచకాలు.
- బీఆర్ఎస్ నేతలు ఫ్రస్టేషన్ కు గురవుతున్నారు.
- స్కాంలు బీఆర్ఎస్ చేస్తే,స్కీంలు ప్రవేశపెట్టి ప్రజాదరణ పొందుతున్నాము. - ప్రజా సంక్షేమమే మా ప్రభుత్వ విధానం.



**హుజురాబాద్ టౌన్ / జూన్ 18 ( తెలంగాణ తేజ) :** గెలిచిన 15 నెలల్లో కౌశిక్ రెడ్డి అనేక బెదిరింపుల ,అరాచకాలు,అక్రమాలు చేసి హుజురాబాద్ పరువుతీస్తున్నాడనీ హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ తీవ్ర స్థాయిలో కౌశిక్ రెడ్డిపై మండిపడ్డారు.బుధవారం రోజున జమ్మికుంట పట్టణంలోని కొత్తపల్లిలో గల శ్రీభక్తఆంజనేయ స్వామి 33వ వార్షికోత్సవ వేడుకల్లో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు ఘనంగా స్వాగతం పలికారు.అనంతరం వారు మీడియాతో మాట్లాడుతూ తప్పు చేసాడు కాబట్టే కౌశిక్ రెడ్డి భయపడి ముందస్తు బెయిల్ కు పోయాడని,గతంలో సన్నిహితంగా ఉన్న గ్రానైట్ వ్యాపారి కుటుంబ సభ్యులు ఏకంగా ఎమ్మెల్యేపై కేసు పెట్టడం అంటే కౌశిక్ రెడ్డి ఏ విధంగా అరాచకం చేశాడో అర్థం అవుతుందని అన్నారు.ఎన్నికల్లో గెలిపించికపోతే చస్త అని సెంటిమెంట్ తో గెలిచి ఇప్పుడు కేసు కొట్టివేయమని కోర్టుకు ఎక్కారని,న్యాయస్థానాలు ఎన్నిసార్లు మొట్టికాయలు వేసిన కౌశిక్ రెడ్డికి బుద్ధిరావడం లేదని ఆగ్రహం వ్యక్తం చేసారు.ఇలాంటివి ఇప్పటికైనా మానుకోవాలని అన్నారు...

**కౌశిక్ రెడ్డి పిచ్చి బీఆర్ఎస్ నాయకులకు పట్టింది..**

బీఆర్ఎస్ నాయకురాలు కవిత చెప్పినట్లుగా పార్టీలో దయ్యాలు ఉన్నాయని ఆ దయ్యంలో కౌశిక్ రెడ్డి మొదటి వరసలో ఉంటారని,కౌశిక్ రెడ్డి పిచ్చి బీఆర్ఎస్ నాయకులకు పట్టిందనీ అందుకనే ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేసారు.కేటీఆర్ ఇంతకుముందు కొంచెం పద్ధతిగా మాట్లాడేవారని ఇప్పుడు కౌశిక్ రెడ్డి వెనక ఉండడం వల్ల ఆ పిచ్చి కేటీఆర్ కు పట్టినట్లుందని అని అన్నారు.సీఎం రేవంత్ రెడ్డి పై ఇంకోసారి ఇలాంటి వ్యాఖ్యలు చేస్తే చూస్తూ ఊరుకోబోమనీ హెచ్చరించారు.ప్రజా సంక్షేమమే మా ప్రభుత్వ విధానమని,గడిచిన పదిహేను నెలల్లో మా ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టామని గత బీఆర్ ఎస్ ప్రభుత్వ హయంలో కాళేశ్వరం అవినీతి,ఫోన్ ట్యాపింగ్,కార్ రేసింగ్లో అవినీతి,గొర్ల స్కాంలాంటి అవినీతిలో కూరుకుపోయారని అన్నారు.

**దళారులను నమ్మకండి,అర్హులందరికీ దళిత బంధు అందజేస్తాం..**

దళిత బంధు విషయంలో లబ్ధిదారులెవరు దళారులను నమ్మిమోసపోవద్దని,గతంలో ఓట్ల కోసం మిమ్మల్ని వాడుకున్నారని ఓట్లు లేకపోయినా నా హుజురాబాద్ ప్రజల దళితుల కోసం ప్రభుత్వంతో మాట్లాడి దళితబంధు నిధుల విడుదలకు కృషి చేశామని అన్నారు స్వచ్ఛందంగా అధికారులకు మీ పత్రాలు సమర్పించి నిధులు పొందాలని అన్నారు.ఈ కార్యక్రమంలో జమ్మికుంట మండలస్థాయినాయకులు,సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

## దళిత బడుగు బలహీన వర్గాల సామాజిక నాయకునికి ఘన నివాళి



తెలంగాణ తేజ,ముంబై జూన్ 18 : దళిత బడుగు బలహీన వర్గాల సామాజిక సేవా నాయకుడు ముంబై మాల సంఘం నాయకులు బియ్యాల గణపతి ముంబైలోని ఆస్పిటల్ లో మంగళవారం అనారోగ్యంతో మృతి చెందగా బుధవారం ఉదయం సాయన్ శ్మశాన వాటికలో బంధు మిత్రులు కుటుంబ సభ్యులు దళిత సంఘాల నాయకులు ఆయన అంతిమ యాత్ర లో పాల్గొని ఆయన అంత్యక్రియలు ఘనంగా నిర్వహించారు. ఈ అంతిమ యాత్రలో తెలంగాణ రాష్ట్రం నుంచి ఆలిండియా అంబేద్కర్ యువజన యువజన సంఘం జాతీయ నాయకులు డాక్టర్ కాయితి శంకర్ హాజరై ఘనంగా నివాళి అర్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ కాయితి శంకర్ మాట్లాడుతూ ఆయన చేసిన సేవలను కొనియాడారు త్వరలోనే



తెలంగాణలోనం, ముంబైలోను సంతాప సభలు నిర్వహించనున్నట్లు తెలిపారు. దివంగత గణపతి గారి జిల్లా జగిత్యాల కట్లకుంట గ్రామస్తుడు. అయితే ఆయన కుటుంబం తన తండ్రి నుంచి ఇతని వరకు ముంబై మహానగరంలోనే స్థిరపడ్డారు . ఆయనకు ముగ్గురు కుమారులు ఓ కుమార్తె. అయితే దివంగత గణపతి మహానగరంలో సామాజిక కార్యాలు అనేకం నిర్వహించారు. అతను మాల మాదిగల పురాతన సంఘమైన "ఆంధ్రా హరిజన సేవ సంఘం"లో క్రియశీల పాత్ర పోషించిన ఘనత ఉంది. ఈ నివాళిలో ముంబైలోని పలు సామాజిక సంఘాల ప్రతినిధులు హాజరైయ్యారు. ముంబై తెలుగు మాల సంఘం అధ్యక్షుడు కె. సాయన్న, బైరీ రాజేశ్వర్, బూరం జనార్ధన్, తాళ్ళ శంకర్, లక్మ కైలాస్, రాష్ట్రీయ క్రైస్తవ పరిషత్ ప్రముఖులు ఆనంచు సుధాకర్, మూలనివాసి మాలజీ తదితరులు పాల్గొన్నారు

## రోడ్డు సమస్యను పట్టించుకునే నాధుడు లేరా

**నరకప్రాయంగా ఉన్నా బేగంపేట గ్రామ రోడ్డు**

**ఇప్పటికైనా అధికారులు దృష్టి సారించాలని గ్రామస్తులు, వాహనదారుల వేడుకోలు**

**తెలంగాణ తేజ, బెజ్జంకి జూన్ 18**



సిద్దిపేట జిల్లా బెజ్జంకి మండలంలోని బేగంపేట గ్రామంలో రోడ్డు బాగు చేయాలని మాజీ ఎంపీపీ చింతలపల్లి రవీందర్ రెడ్డి, తాజా మాజీ సర్పంచ్ చింతలపల్లి సంజీవరెడ్డి గ్రామస్తులు వాహనదారులకు తో కలిసి ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వాహనదారులు తీవ్ర ఇబ్బందులు గురి అవుతున్న పట్టించుకునే వారే కరువయ్యారని, రోడ్డు పని మొదలుపెట్టి సంవత్సరం దాటిన పని పూర్తి కావడం లేదని,ఆ రోడ్డు గుండా పోయే ద్విచక్ర వాహన దారులు కింద పడి గాయాలపాలు అయ్యారని ఈ రోడ్డు గుండా పోతే ఎప్పుడు ఎం జరుగుతుందేమోనని ఆందోళన చెందుతున్నారు.ఓ వైపు దుమ్ము ధూళితో వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కొం టున్నారని, సంబంధిత అధికారులు సమస్యను పరిష్కరించి రోడ్డు త్వరితంగా పూర్తిచేయాలని, లేనిపక్షంలో రాజు రహదారిపై ధర్నాకు దిగుతామని గ్రామస్తులు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మోహన్ రెడ్డి, తిరుపతి రెడ్డి, ఏల శేఖర్ బాబు, నరేష్, సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

## గంజాయి నిర్మూలనలో యువత పాత్ర కీలకం

**తేజ (తిమ్మాపూర్ జూన్ 18):-** కరీంనగర్ జిల్లా పోలీస్ కమిషనర్ సూచనల మేరకు తిమ్మాపూర్ మండలంలో ని రామకృష్ణా కాలనీ లో గల జ్యోతి బాపులే బిసి వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్లో విద్యార్థులకు గంజాయి నిర్మూలన గురించి అవగాహన కల్పించడం జరిగింది. చాలామంది యువత గంజాయి మత్తులో పడి తమ జీవితాలను నాశనం చేసుకుంటున్నారని ఎవరైనా గంజాయి అమ్మినట్లయితే పోలీస్ వారికి సమాచారం అందించవలసిందిగా తెలిపారు. అలాగే గంజాయి ని సేవించడం లేదా అమ్మినట్లయితే చట్టరీత్య చర్య తీసుకో పడుతుందని హెచ్చరించడం



జరిగింది. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపాల్ వెంకట రమణ పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గొర్రెలు మేకల పెంపకం దారుల సంఘం జిల్లా 3వ మహాసభలను జయప్రదం చేయండి

**జీఎంపీఎస్ తొర్రూరు మండల అధ్యక్షులు ఎద్దు ఐలయ్య, కోశాధికారి మేకల మధు.**

**జీఎంపీఎస్ జిల్లా మహాసభల కరపత్రాల ఆవిష్కరణ.**



తొర్రూరు జూన్ 18 (తేజ న్యూస్): గొర్రెలు మేకల పెంపకం దారుల సంఘం మహబూ బాబాద్ జిల్లా 3వ మహాసభలను సంఘం నాయకులు సభ్యులు గొల్ల కురుమలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని జిఎంపిఎస్ తొర్రూరు మండల అధ్యక్షులు ఎద్దు ఐలయ్య, మండల కోశాధికారి మేకల మధు లు పిలుపునిచ్చారు. బుధవారం తొర్రూరు మండలం మడూరు గ్రామంలో గొర్రెలు మేకల పెంపకం దారుల సంఘం జిఎంపిఎస్ మహబూబాబాద్ జిల్లా 3వ సభల కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎద్దు ఐలయ్య, మేకల మధులు సంయుక్తంగా మాట్లా డుతూ గొల్ల కురుపాలకు గొర్రెల పంపిణీ చేస్తానని గత కెసిఆర్ ప్రభుత్వం ఒక విడత పంపిణీ చేసి రెండో విడత పంపిణీ చేయకుండా మోసం చేసినందుకే గత కెసిఆర్ ప్రభుత్వానికి బుద్ధి చెప్పి రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని గెలిపించుకుంటే ప్రస్తుత రేవంత్ రెడ్డి ప్రభుత్వం కూడా కేసీఆర్ బాటలోనే నడిచి గొల్ల కురుమల ఓట్లతో అధికారంలోకి వచ్చి ఓడెక్కేదాకా ఓడ మల్లన్న ఒడెక్లినంక బోడి మల్లన్న అనే రీతిగా ప్రస్తుత రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఉందని విమర్శించారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వ స్పందించి ఎన్నికలలో ఇచ్చిన హామీ గొల్ల కురుమలకు రెండో విడతగా 2 లక్షల రూపాయల నగదును లబ్ధిదారుల వ్యక్తిగత ఎకౌంట్లో వేస్తానన్న హామీని తక్షణమే నెరవేర్చాలని డిమాండ్ చేశారు. లేనియెడల గొల్ల కురుమలందరినీ ఐక్యం చేసి పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలు నిర్వహించడానికి వెనుకాడ బోమని హెచ్చరించారు. ఈనెల 22 ఆదివారం మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో నిర్వహిస్తున్న 3వ మహాసభలను గొర్ల కాపర్లు గొల్ల కురుమలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గొర్రెలు మేకల పెంపకం దారుల సంఘం నాయకులు గజ్జి యాకయ్య, తోకల మల్లయ్య, జీ. నర్సయ్య, మందపూరి శివ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పెద్దమ్మ తల్లి అమ్మవారికి బోనాల సమర్పణ.



సింగరేణి తెలంగాణ తేజ

సింగరేణి మండల కేంద్రంలో శ్రీశ్రీశ్రీ పెద్దమ్మ తల్లి ఆలయం నిర్మాణం చేపట్టి ఎనిమిదవ వార్షికో త్సవం ముగింపు అన ంతరం బుధవారం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో గ్రామ మహిళలు భారీ ఎత్తున తరలివచ్చి అమ్మవారికి బోనాలు సమర్పించారు. ఆలయ కమిటీ సభ్యులు నారాయణ మాట్లాడుతూ పెద్దమ్మతల్లి ఆలయం నిర్మాణం చేపట్టి ఎనిమిది సంవత్సరాలు సందర్భంగా వార్షికోత్సవం గ్రామస్తులు సహకారంతో విజయవంతం చేయడం జరిగిందని అనంతరం బుధ వారం అమ్మవారికి భవనాలు ఘనంగా సమర్పించడం జరిగిందని భారీ ఎత్తున ఘనంగా వార్షికోత్సవం జరిగినందుకు సహకరించిన దాతలకు గ్రామస్తులకు కృతజ్ఞతలు తెలిపారు. అమ్మవారి చల్లని ఆశీస్సులు గ్రామ ప్రజలపై ఉండాలని కోరారు.

## అధిక ఫీజులు వసూలు చేస్తే ప్రైవేట్ విద్యాసంస్థలను సీజ్ చేయాలి

### ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి మచ్చ రమేష్



తెలంగాణ తేజ,చొప్పదండి

అధిక ఫీజులు వసూలు చేస్తున్న ప్రైవేట్ విద్యాసంస్థలను సీజ్ చేయాలనీ ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి మచ్చ రమేష్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో ముఖ్య కార్యకర్తల సమావేశం లో ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు... పెండింగ్లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్, స్కాలర్షిప్, బకాయిలను విడుదల నిర్లక్ష్యం కొనసాగితే.. మంత్రులను అడ్డుకుంటామని పేర్కొన్నారు. విద్యార్థులకు 5 లక్షల భరోసా కార్డు ఎలక్ట్రిక్ స్కూటీలు ఇంకెప్పుడు అని ప్రశ్నించారు. విద్యారంగం పూర్తిగా గాడి తప్పిందని, ప్రభుత్వ విద్యాసంస్థల్లో సరైన సౌకర్యాలు లేవని, తెలిపారు. విద్యార్థులు లేరని సాకుతో ప్రభుత్వం 12 ఎస్సి గురుకుల ఇంటర్ కళాశాలను మూసివేసే నిర్ణయాన్ని మార్చుకోవాలన్నారు. రియంబర్స్మెంట్ స్కాలర్షిప్ బకాయిలు విడుదలపై ఇచ్చిన మాట ప్రభుత్వం విస్మరిస్తుందని, విద్యార్థులకు ఓట్లు లేకపోతే వారి తల్లిదండ్రులకు ఉన్నాయని వారు అప్పులు చేసి ఫీజులు కట్టి సర్టిఫికెట్లు తీసుకున్నారని వెంటనే ఫీజు బకాయిలు విడుదల చేయకపోతే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రభుత్వం పై తిరుగుబాటు తప్పదని హెచ్చరించారు. అన్ని రకాల బకాయిలను విడుదల చేస్తున్న ప్రభుత్వం విద్యార్థులు చదువులకు నిధులు విడుదల చేయకుండా జాప్యం చేయడం సరికాదని, వెంటనే ప్రభుత్వం ఫీజు బకాయిలను విడుదల చేసి అన్ని విద్యారంగ సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని మచ్చ రమేష్ డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ మండల నాయకులు మచ్చ పవన్ కళ్యాణ్, రామ్, రేవంత్, ప్రశాంత్, శ్రీకాంత్, కృష్ణ, రఘు, మనోజ్ లు పాల్గొన్నారు.

## బెజ్జంకి లక్ష్మి నర్సింహా స్వామి దేవస్థాన ఆలయ ఈవో గా శ్రీధర్ రెడ్డి





తెలంగాణ తేజ, బెజ్జంకి జూన్ 18

సిద్దిపేట జిల్లా బెజ్జంకి మండలములోని ఏకశిలా కొండపై కొలువుదీరిన బెజ్జంకి శ్రీ లక్ష్మీనరసి ంహస్వామి ఆలయ ఎండోమెంట్ అధికారిగా కె. శ్రీధర్ రెడ్డి బుధవారం పదవి బాధ్యతలు చేపట్టారు.నూతన బాధ్యతలు చేపట్టిన ఆలయ ఈవో కి ఆలయ చైర్మన్, కమిటీ సభ్యులు, ఆలయ పూజారి మధుసూదనాచార్యులు ఘన స్వాగతం పలికి శాలువాతో సత్కరించారు.గతంలో ఇక్కడ పనిచేసిన ఈవో పివి శర్మ గత మే నెలలో పదవి విరమణ పొందారని తెలిపారు.ఈ సందర్భంగా ఆలయ ఈవో శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తుల సహకారంతో దేవస్థాన అభివృద్ధికి తోడ్పడతానని తెలిపారు. అనంతరం హైదరాబాద్ కి చెందిన కేశవేణి ప్రవీణ్ కుమార్ లక్ష్మీదేవి, బాలకృష్ణ యాదమ్మ ఇరువురు దంపతులు లక్ష్మీ నరసింహ స్వామి కళ్యాణాన్ని ఆలయ అర్చకుల చేతుల మీదుగా అంగరంగ వైభవంగా జరిపిం చారు.ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ జెల్లా ప్రభాకర్, పాలకవర్గ సభ్యులు ఐలేని జయ శ్రీనివాస్,గుబిరే చంద్రం, బర్ల రాజయ్య, ఆలే అర్చకులు మధుసూద నాచార్యులు, రిటైర్డ్ ఈవో పీవీ శర్మ, శేషం సునీత, ప్రవీణ్, కనుకయ్య తదితరులు పాల్గొన్నారు.

## స్పోర్ట్స్ స్కూల్ సెలక్షన్స్ పర్యవేక్షించిన ఇల్లంతకుంట ఎంపీడీవో శశికళ

(రాజన్న సిరిసిల్ల తెలంగాణ తేజ) 18 జూన్



తెలంగాణ స్పోర్ట్స్ స్కూల్ ప్రవేశానికై ఇల్లంతకుంట మండల స్థాయి సెలక్షన్స్ బుధవారం రోజు మండలంలోని గాలిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో నిర్వహించగా ఇట్టి ఎంపికలను ఇల్లంతకుంట ఎంపీడీవో వై శశికళ పర్యవేక్షిం చారు. 2025- 26 విద్యా సంవత్సరానికి గాను తెలం గాణ స్పోర్ట్స్ స్కూల్ ప్రవేశానికై మండలంలోని నాలుగవ తరగతి చదువుతున్న విద్యార్థులకు మండల విద్యాధికారి సిహెచ్ శ్రీనివాస్, పాఠశాల ప్రధానోపాధ్యా యురాలు మేకల పావని పర్యవేక్షణలో ఈవెంట్స్ నిర్వహించి ప్రతిభ చూపిన విద్యార్థులను జిల్లా స్థాయికి ఎంపిక చేయనైనది. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వై. శశికళ, ఎంఈఓ సిహెచ్. శ్రీనివాస్, హెచ్ఎం మేకల పావని, పంచాయతీ కార్యదర్శి అనిల్, వ్యాయామ ఉపాధ్యాయులు సిహెచ్ సంపత్ రావు, సాన బాబు, రాజు, సాబీర్, మామిడి శ్రీనివాస్ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

# ముఖ్యమంత్రి, ఎమ్మెల్యే చిత్రపటాలకు పాలాభిషేకం

తెలంగాణ తేజ,చొప్పదండి



తెలంగాణ ప్రజా ప్రభుత్వం రైతు భరోసా కింద తొమ్మిది వేల (9,000/- )కోట్ల రూపాయలను ఏకధాటిగా విడుదల చేసిన తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ మేడిపల్లి సత్యం కృతజ్ఞత తెలుపుతూ... కాట్నపెల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో గ్రామ ప్రజలు, రైతులు, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి,స్థానిక మేడిపల్లి సత్యం చిత్ర పటానికి పాలాభిషేకం చేశారు. కార్యక్రమం లో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరి మహేష్ ,పట్టణ అధ్యక్షులు నిజనపురం చందు, ఆత్మ చైర్మన్ గుర్రం రాజేందర్ రెడ్డి, కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పేరుమండ్ల గంగయ్య గౌడ్, ఒళ్ళాల కృష్ణహరి,మార్కెట్ కమిటీ వైస్ చైర్మెన్ మునిగల రాజేందర్,గాజంగి రాములు, కట్టెకోల తార, ముద్దాం తిరుపతి,గుర్రం రమేష్, కదారి శంకర్, మావూరపు రాములు,బండారి అంజి, గ్రామ శాఖ అధ్యక్షులు,గన్ను సంజీవరెడ్డి,గ్రామ రైతులు,ప్రజలు ,మండల నాయకులు పాల్గొన్నారు.

# పలు ఆరోగ్య ఉప కేంద్రములను తనిఖీ చేసిన జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ రజిత



(రాజన్న సిరిసిల్ల తెలంగాణ తేజ) 18 జూన్

బుధవారం రోజున జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రజిత రాజన్న సిరిసిల్ల తంగళ్ళపల్లి మండలంలో గల చిన్న బోనాల ,పెద్దూరు ఎల్లారెడ్డిపేట మండలంలోని వెంకటాపురం ఆరోగ్య ఉపకేంద్రములను జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి, డిఐఓ, ప్రోగ్రాం ఆఫీసర్లు వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమం పై ఆకస్మికంగా తనిఖీ నిర్వహించినారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి రికార్డులను పరిశీలించి0-5 సంవత్సరాల పిల్లలకు టీకాలు ఇచ్చిన తర్వాత రెండు గంటలు పాటు టీకాలు వేసిన ప్రాంతంలోనే అబ్జర్వేషన్ లో ఉంచుకొని మరో రెండు రోజులపాటు సంబంధిత ఏఎన్ఎం మరియు ఆశ వర్కర్లు టీకాలు వేసిన పిల్లల ఇంటికి వెళ్లి పర్యవేక్షించాలని సూచిస్తూ,సకాలంలో విధులు నిర్వర్తించవలసిందిగా లేనియెడల సి సి ఏ రూల్స్ ప్రకారము చర్యలు తీసుకుంటామని హెచ్చరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డి ఐ ఓ డాక్టర్ సంపత్ కుమార్, డాక్టర్ నహీం జహన్ మరియు సంబంధిత వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# ఐసీఎంఏఐ పురస్కారానికి సింగరేణి ఎంపిక

**- వ్యయ నియంత్రణ చర్యలకు జాతీయ స్థాయి గుర్తింపు**

**- మెగా పరిశ్రమల విభాగంలో మూడో బహుమతి కైవసం - సిఎండి బలరాం నాయక్ హర్షం**



**మందమర్రి జూన్ 18 (తెలంగాణ తేజ న్యూస్)**

సింగరేణి అవలంబిస్తున్న వ్యయ నియంత్రణ చర్యలకు జాతీయ స్థాయిలో గుర్తింపు లభించింది. దేశంలో పార్లమెంటు చట్టం క్రింద ఏర్పడిన చట్టబద్ధ ప్రతిష్ఠాత్మక సంస్థ అయిన ఇన్స్టిట్యూట్ ఆఫ్ కాస్ట్ అకౌంటెంట్స్ ఆఫ్ ఇండియా (ఐసీఎంఏఐ) ప్రతి సంవత్సరం ప్రదానం చేసే జాతీయ స్థాయి పురస్కారానికి సింగరేణి ఎంపికైంది. 2024 సంవత్సరానికి గాను నేషనల్ అవార్డు ఫర్ ఎక్స్ లెన్స్ ఇన్ కాస్ట్ మేనేజ్మెంట్లో తృతీయ బహుమతికి సింగరేణిని ఎంపిక చేసినట్లు ఐసీఎంఏఐ అధ్యక్షులు సిఎంఎ బిభూతి భూషణ్ నాయక్ ప్రకటించగానే సింగరేణి చైర్మన్ మేనేజింగ్ డైరెక్టర్ బలరాం నాయక్ హర్షం వ్యక్తం చేశారు. సుప్రీంకోర్టు విశ్రాంత న్యాయమూర్తి, నేషనల్ కంపెనీ లా అప్పిలేట్ ట్రిబ్యునల్ చైర్పర్సన్ జస్టిస్ ఎస్జే. ముఖోపాధ్యాయ నేతృత్వంలోని న్యాయ నిర్ణేతల బృందం సింగరేణిని మూడవ బహుమతికి ఎంపిక చేసినట్లు వెల్లడించారు. జూన్ 23 న సాయంత్రం ఢిల్లీలోని విజ్ఞాన భవన్లో బహుమతి ప్రదానం ఉంటుందన్నారు. అదే రోజు ఉదయం విజ్ఞాన భవన్ లో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ముఖ్య అతిథిగా పాల్గొనే 12వ జాతీయ విద్యార్థుల స్నాతకోత్సవంలో బహుమతి గ్రహీతలు కూడా పాల్గొనాల్సిందిగా కోరారు. ప్రభుత్వ సంస్థల్లో మెగా పరిశ్రమల విభాగంలో అనేక పరిశ్రమలు ఉండగా వీటిలో ఖర్చు నియంత్రణలో సింగరేణి సంస్థకు మూడో స్థానం లభించడం పట్ల సిఎండి బలరామ్ నాయక్ సంతోషం వ్యక్తం చేశారు. ఇది సింగరేణి ఉద్యోగులు, అధికారుల సమష్టి కృషికి లభించిన గుర్తింపు అని పేర్కొన్నారు. చైర్మన్ గానే కాక, డైరెక్టర్ ఫైనాన్స్ గా ఏడు సంవత్సరాలుగా విశేష సేవలు అందిస్తున్న ఎన్. బలరామ్ ఖర్చు నియంత్రణపై ప్రత్యేక దృష్టి సారించారు. ఆర్థికపరమైన అంశాల్లో పలు సంస్కరణలను తీసుకొచ్చారు. ముఖ్యంగా ఉత్పత్తి ఖర్చులు తగ్గించడం కోసం పలు రకాల చర్యలు తీసుకున్నారు. బొగ్గు, ఓవర్ బర్డెన్ తొలగింపులో తీసుకున్న ఆర్థిక వెసులుబాటు చర్యలు, ఉత్పత్తి, ఉత్పాదకతలు పెంచడానికి ఎంతగానో దోహద పడ్డాయి. భారీ యంత్రాలకు కావలసిన విడి భాగాలను గతంలో ఇష్టారీతిన కొంటుండేవారు, అయితే స్పేర్ పార్ట్స్ ఎన్ని అవసరమో అంచనా వేసి అన్ని మాత్రమే కొనడం వల్ల భారీ వ్యయ నియంత్రణ సాధించ గలిగారు. ఇవే కాకుండా ప్రతీ విభాగంలో వృథాను అరికట్టారు. గనుల వారీగా వ్యయ నియంత్రణ చర్యలు చేపట్టారు. ఇది మంచి ఫలితాలను ఇచ్చింది. వీటన్నిటికన్నా ముఖ్యంగా సింగరేణి సంస్థలోని అన్ని రకాల ఆర్థిక వ్యవహారాలను ఎస్ఎపి ద్వారా నిర్వహించ చడం వల్ల దుబారాకు అవకాశం లేకుండా, అన్ని వ్యవహారాలు పారదర్శకంగా నిర్వహించబడుతు న్నాయి. బొగ్గు అమ్మకాలు, సింగరేణికి కావలసిన యంత్రాలు, వస్తువుల కొనుగోళ్లు, సిం గరేణి పొందే సేవలు , కార్మికుల జీత భత్యాలు, అలవెన్స్ లు, బోనస్ లు, ఇలా కీలకమైన విభాగాల్లో అన్ని రకాల ఆర్థిక లావాదేవీలను ఎస్ఎపి ద్వారా నిర్వహిస్తూ పెద్ద ఎత్తున వ్యయ నియంత్రణ సాధించబడింది.

# అభివృద్ధిని చూసి ఓర్వలేక బిఆర్ఎస్ దొంగ దీక్షలు దొంగ నిరసనలు

**కోట్లలో అభివృద్ధి పనులు జరుగుతుంటే నిద్రపోతున్నారా - మండల అధ్యక్షులు పీరినాకి నవీన్**

**ఉమ్మడి ఖమ్మం బ్యూరో తెలంగాణ తేజ న్యూస్**



మణు గూరు మండలంలో శరవేగంగా జరుగుతున్న అభివృద్ధి పనులను చూసి ఓర్చుకోలేక తట్టుకోలేక ఉనికి కాపాడుకోవడం కోసం ధర్నా నిరసన కార్యక్రమం చేయడం సిగ్గుచేటు మణుగూరు మున్సిపాలిటీలో మరియు గ్రామ పంచాయతీలలో మునుపెన్నడూ లేని విధంగా కోట్ల రూపాయల నిధులను తీసుకొచ్చి వాటర్ ట్యాంకులు, సీసీ రోడ్లు, సైడ్ డ్రైన్స్, విద్యుత్ ట్రాన్స్ఫార్మర్లు ఏర్పాటు పట్టణం వరద ముంపుకు గురి కాకూడదని ప్రధాన ఉద్దేశంతో కట్టువాగు, మొట్ల వాగు,కోడిపుంజుల వాగు ల పై ప్రణాళికలను రూపొందించి కోట్ల రూపాయలను వెచ్చించి పూడిక తీత పనులను ప్రారంభించి పర్యవేక్షిస్తున్నటువంటి ప్రజా నాయకుడు అభివృద్ధి ప్రదాత ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు గత మీ పాలనలో మణు గూరు మండలాన్ని అంధకారంలోకి నెట్టి దోచుకోవడం దాచుకోవడం సెటిల్మెంట్లు తప్ప అభివృద్ధిపై శ్రద్ధ పెట్టని మీరు ఈరోజు ఎన్నో అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు నిర్వహిస్తూ అధికారులతో పలుమార్లు రివ్యూలు ఏర్పాటు చేసి అభివృద్ధికి సంబంధించిన పనులను కాంట్రాక్టర్లను ప్రోత్సహించి పనులు జరిగే విధంగా ఆదేశాలు జారీ చేస్తూ మండల అభివృద్ధిని ముందుకు తీసుకెళుతున్న ప్రజా నాయకుడు మరియు ప్రజా ప్రభుత్వం పైన కాంగ్రెస్ ఎమ్మెల్యే పాయం పైన నిందలు వేస్తూ దొంగ నిరసనలకు పునుకుంటే ఊరుకునే ప్రసక్తే లేదు ప్రజలు అంత గమనిస్తూనే వున్నారు తాగిన బుద్ధిచెపుతారు అని మండల కాంగ్రెస్ అధ్యక్షులు తెలియజేసారు

## దాడికి పాల్పడిన వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలి

**వెంటనే అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించాలి**



**సింగరేణి తెలంగాణ తేజ**

ఖమ్మం జిల్లా కామేపల్లి మండలం పరిధిలోని పింజర మడుగు గ్రామంలో ఎస్సీ కులానికి చెందిన ఓ కుటుంబం పై అదే గ్రామానికి చెందిన వ్యక్తులు దాడికి పాల్పడిన ఘటన వెలుగులోకి వచ్చింది. ఈ ఘటన పై ఖమ్మం జిల్లా నాయకులు తురుగంటి అంజయ్య,సింగరేణి మండల ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు అంజయ్య, మండల అధ్యక్షుడు నాగేంద్రబాబు , ఎమ్మార్పీఎస్ నాయకులు ఆదెర్ల రాములు, రాయల శ్రీను స్పందించి జరిగిన సంఘటన పై పూర్తి సమాచారం తెలుసుకుని బాధితులపై స్టేషన్లో ఫిర్యాదు చేయడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ ఈ ఘటనకు పాల్పడిన వ్యక్తులపై కేసు నమోదు చేసి వెంటనే రిమాండ్ కు తరలించాలని ఖండించడం జరిగింది. ఎస్సీలపై దాడికి ఎవరైనా పాల్పడినచో కఠిన చర్యలు చేపడతామని ఎమ్మార్పీఎస్ సంఘం గర్జించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు తూరుగంటి అంజయ్య, అంజయ్య, నాగేంద్రబాబు, రాములు, రవి, శ్రీను, బాలకృష్ణ, వినీత్, చిప్పలపల్లి శ్రీను, ఆదర్ల ఉపేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## 133.8 కిలోల గంజాయి దగ్ధం

**- కరీంనగర్ పోలీస్ కమీషనర్ గౌస్ ఆలం ఐపీఎస్**



**కరీంనగర్ క్రైమ్ తేజ:**

కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని వివిధ పోలీస్ స్టేషన్లలో నమోదైన కేసుల్లో స్వాధీనం చేసుకున్న 133.8 కిలోల గంజాయిని ఈరోజు (బుధవారం) ధ్వంసం చేసినట్లు కరీంనగర్ పోలీస్ కమిషనర్ శ్రీ గౌస్ ఆలం ఐపీఎస్ ఒక ప్రకటనలో తెలిపారు.మానకొండూరు పోలీస్ స్టేషన్ పరిధిలోని ఈదులగట్టెపల్లి గ్రామంలో ఉన్న వెంకటరమణ ఇన్సినేటర్‌లో పోలీస్ కమీషనర్ సమక్షంలో డ్రగ్ డిస్పోసల్ కమిటీ ఆధ్వర్యంలో ఈ గంజాయిని దహనం చేసినట్లు ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఏసీపీలు వేణుగోపాల్, విజయ్ కుమార్, ఇన్స్పెక్టర్లు పుల్లయ్య, సంజీవ్, రజినీకాంత్, అలాగే ఇన్సినరేటర్ ప్లాంట్ కు చెందిన తిరుపతి మరియు ప్రభాకర్ రెడ్డిలతో పాటు ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# అర్హులైన నిరుపేదలకు ఇండ్లు మంజూరు చేయాలి

**బీఆర్ఎస్ పార్టీ మైనార్టీ నాయకులు షేక్ గౌస్ ఉద్దీన్**

**సింగరేణి తెలంగాణ తేజ**



రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకంలో అర్హులైన నిరుపేదలకు అన్యాయం జరుగుతుందని, ఇందిరమ్మ కమిటీల ఆధ్వర్యంలో ఈ జాబితాను రూపొందించ చడంలో ఆంతర్యం ఏమిటని సింగరేణి బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు షేక్ గౌసుద్దీన్ అన్నారు. ఈ సందర్భంగా షేక్ గౌసుద్దీన్ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల పథకం ఇల్లు లేని వారికి, కిరాయి గృహాల్లో ఉన్న వారికి కాకుండా ఇందిరమ్మ కమిటీల పేరుతో సింగరేణి గ్రామపం చాయతీ వ్యాప్తంగా అర్హులకు కాకుండా, ఇందిరమ్మ కమిటీలు వారికి అనుకూలంగా ఉన్న వారికే ఇల్లు మంజూరు చేస్తు న్నారని అర్హులైన లబ్ధిదారులను పక్కన పెడుతున్నారని ఆయన అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల మంజూరుకి నాయకులు పైరవీలు జోరుగా జరుగు తున్నాయి. ముగ్గురు మంత్రులు తక్షణమే స్పందించి మండలంలో అర్హులైన లబ్ధిదారులకే ఇండ్లు మంజూరు చేయాలని, వీటి ఎంపికలో పూర్తి పారదర్శకతను పాటించాలని డిమాండ్ చేశారు. నిజమైన అర్హులకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయకపోతే జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు.

# విద్యార్థులు, వారి తల్లిదండ్రులతో ఎంఈఓ జయరాజు

**పునః ప్రారంభమైన కొత్తతండా పాఠశాల**



**సింగరేణి తెలంగాణ తేజ**

విద్యార్థులు లేక మూతబడ్డ సింగరేణి మండలం కొత్త తండా ప్రాథమిక పాఠశాలను బుధవారం మండల విద్యాశాఖ అధికారి దుగ్గిరాల జయరాజు పునర్ ప్రారంభించారు. గత రెండు ఏండ్లుగా మూతపడిన ఆ పాఠశాలను ప్రారంభించడానికి ఎంతో జయరాజు కొత్త తండ లో ఇంటింటా సర్వే నిర్వహించి , విద్యార్థుల తల్లిదండ్రులకు అవగాహన కల్పించి, 15 మంది విద్యార్థులను నూతనంగా పాఠశాలలో ప్రవేశం కల్పించి, వారికి పుస్తకాలు, టై, బెల్టులు అందజేశారు. ఈ సందర్భంగా ఎంఈఓ జయరాజు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్యను, అది కూడా ఇంగ్లీష్ మీడియం లోనే అందిస్తున్నామని, పుస్తకాలు, ఏకరూప దుస్తులు,నాణ్యమైన మధ్యాహ్న భోజనం అన్ని ఉచితంగానే అందిస్తున్నామన్నారు. ప్రతి పిల్లవాడు మా పిల్లవాడుగా భావించి పాఠాలు బోధిస్తామని, దానిని ప్రతి పిల్లవాడు యొక్క తల్లిదండ్రులు గుర్తించి, సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు చిట్టిబాబు, పాపాలాల్ ,శ్యామలాల్, శంకర్, హర్య, బన్సిలాల్, అజ్మీర వీరు నాయక్ , నాగేశ్వరావు, సిఆర్పి రాములు, గ్రామ పెద్దలు, తదితరులు, పాల్గొన్నారు.

# నియామక పత్రం అందుకుంటున్న శేఖర్ నాయక్

**లంబాడి హక్కుల పోరాట సమితి జిల్లా కార్యదర్శిగా వాంకుడోత్ శేఖర్ నాయక్**

**సింగరేణి తెలంగాణ తేజ**

లంబాడి హక్కుల పోరాట సమితి ఖమ్మం జిల్లా కార్యదర్శిగా సింగరేణి మండలం గిద్దెవారిగూడెంతండా చెందిన వాంకుడోత్ శేఖర్ నాయక్ ను నియమితులయ్యారు. లంబడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు దారావత్ గణేష్ నాయక్, జాతీయ అధ్యక్షుడు మూడవత్ శ్రీనివాస్ నాయక్, రాష్ట్ర అధ్యక్షుడు ఫుల్ సింగ్ నాయక్, ఆదేశాల మేరకు రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు అజ్మీర సుశీల భాయి నియామక ఉత్తర్వులు అందజేసినారు చేశారు. ఈ సందర్భంగా వాంకుడోత్ శేఖర్ నాయక్ మాట్లాడుతూ గిరిజనుల కష్టసుఖాల్లో పాలుపంచుకుంటూ వారి సమస్యలు పరిష్కారం కోసం కృషి చేస్తానని తెలిపారు. అనాది నుండి వెనకబడిన తమ జాతిల్లో చైతన్య తీసుకొచ్చి వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని వెల్లడించారు. తనకు అవకాశం కల్పించిన ఎల్ హెచ్ పి ఎస్ నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా మహిళా విభాగం అధ్యక్షురాలు జ్యోతిబాయ్,



సింగరేణి మండల అధ్యక్షుడు ఆంగోత్ రవి నాయక్ (ఠాగూర్), భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షుడు భూక్య కృష్ణ, భూక్యా నవీన్, మాన్ సింగ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# రాజకీయ జోక్యంతో సింగరేణికి కష్టాలు

**బకాయిలు రాకుంటే సంస్థ మనుగడకే ముప్పు**

**తెలంగాణ రాష్ట్రం ఒక్క బొగ్గు గనిని తీసుకురాలే**

**బ్రాంచ్ వైస్ ప్రెసిడెంట్ జె.శ్రీనివాస్**




**మందమర్రి జూన్ 18 (తెలంగాణ తేజ న్యూస్)** తెలంగాణ రాష్ట్రం వస్తే నీళ్లు నిధులు నియామకాలతో సింగరేణి బొగ్గు గనులు నూతన వెలుగులు విరజివమ్మతాయని, విరామం లేకుండా సింగరేణి ఉద్యోగుల మెరుపు సమ్మెతో ఉద్భవించిన తెలంగాణ రాష్ట్రం అవతరణ అనంతరం సింగరేణిలో రాజకీయ జోక్యంతో 40 వేల కోట్ల బకాయిలు రాబట్టుకోలేక నష్టాల బాటలో ప్రయాణించాల్సి వస్తుంది అని హెచ్ఎంఎస్ ఏరియా ఉపాధ్యక్షుడు జె.శ్రీనివాస్ అన్నారు. మందమర్రి ఏరియా హెచ్ఎంఎస్ కార్యాలయంలో బుధవారం ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, సింగరేణికి రావలసిన 40 వేల కోట్ల బకాయిలు రాకుంటే నూతన బొగ్గు బావులు రావని, నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు పుట్టవని, భవిష్యత్తులో సింగరేణి మనుగడ ప్రశ్నార్ధకంగా మారుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రం వచ్చిన 11 సంవత్సరాల ప్రభుత్వాల రాజకీయ జోక్యంతో కోట్లాది రూపాయలను ప్రభుత్వానికి తరలించకు పోతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కరోనా సమయంలో 40 కోట్లు, మెడికల్ కాలేజీ కి 500 కోట్లు, ట్రాన్స్కో, జెన్కోలు బాకీ పడ్డ 40 వేల కోట్లతో పాటు సిఎస్ఆర్, డిఎంఎఫ్టి నిధులను సింగరేణికి సంబంధంలేని ప్రాంతాలలో నాయకులు ఖర్చు చేయడం విడ్డూరమన్నారు. యూనియన్ సంఘాలన్నీ ఏకమై సింగరేణి అభివృద్ధి కోసం కలిసికట్టుగా బకాయిలు వసూలు చేసేలా పోరాటాలు కొనసాగించాలని పిలుపునిచ్చారు. ప్రస్తుత కాలానుగుణంగా పెరుగుతున్న ధరలకు తగినట్టు వేజ్ బోర్డులో గ్రాద్యుటి 50 లక్షలకు పెంచాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్ పార్వతి రాజిరెడ్డి, నాయకులు ఎర్ర శ్రీనివాసరెడ్డి , చొప్పరి రామస్వామి , పులిపాక గట్టయ్య , సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# మత్తు పదార్ధాల విక్రయాలపై కఠిన చర్యలు

## కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం



**కరీంనగర్ క్రైమ్ తేజ:**
నిషేధిత మత్తు పదార్థాల విక్రయాలపై కఠిన చర్యలు తప్పవని కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం హెచ్చరించారు. కమిషనరేట్ పరిధిలో నార్కోటిక్ సెల్ కార్యాలయాన్ని ఏర్పాటు చేశామని, ఈ సందర్భంగా బుధవారం ఆయన వెల్లడించారు. నార్కోటిక్ జాగిలం 'లియో'తో జిల్లా కేంద్రంలో తనిఖీలను ముమ్మరం చేసినట్లు ఆయన తెలిపారు.కమిషనరేట్ పరిధిలో నిషేధిత గంజాయి, మాదక ద్రవ్యాల అక్రమ రవాణాను నిరోధించడానికి కరీంనగర్ ఒకటవ ఠాణా పోలీసులు బుధవారం విస్తృత తనిఖీలు నిర్వహించారు. బస్టాండ్, పార్సిల్ కార్యాలయాలు, కిరాణా షాపులు, పాన్ షాపులు, హాస్టళ్లు, అనుమానిత ఇళ్లలో ఎస్సై రాజన్న ఆధ్వర్యంలో ఈ తనిఖీలు జరిగాయి. నార్కోటిక్స్ విభాగంలో ప్రత్యేక శిక్షణ పొందిన పోలీస్ జాగిలం, డాగ్ హ్యాండ్లర్ కానిస్టేబుల్ ఎ. శంకర్ కూడా ఈ తనిఖీల్లో పాలుపంచుకున్నారు.ప్రజలు బాధ్యతాయుతంగా వ్యవహరించి, ఎవరైనా వ్యక్తుల వద్ద ప్రభుత్వం నిషేధించిన గంజాయి లేదా ఇతర మత్తు పదార్థాలు ఉన్నా, వాటిని విక్రయిస్తున్నట్లు సమాచారం ఉన్నా వెంటనే డయల్ 100కు కాల్ చేసి పోలీసులకు తెలియజేయాలని కమిషనర్ గౌస్ ఆలం విజ్ఞప్తి చేశారు. కమిషనరేట్ వ్యాప్తంగా ఈ తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని ఆయన స్పష్టం చేశారు.

## ఎస్సై సిరిసిల్ల అశోక్ దాచారం గ్రామంలోని మండల

# ప్రాథమిక పాఠశాలలో అక్షర అభ్యాసం సీసీ కెమెరాలు ప్రారంభోత్సవం

**(రాజన్న సిరిసిల్ల తెలంగాణ తేజ) 18 జూన్**
సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలం లోని దాచారం గ్రామ మండల ప్రాథమిక పాఠశాలలో అక్షర అభ్యాసం మరియు సీసీ టీవీ కెమెరాలు గ్రామస్తులు, ఉపాధ్యాయుల సహకారంతో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఇల్లంతకుంట మండల ఎస్సై సిరిసిల్ల అశోక్ ప్రారంభించి పాఠశాల, గ్రామ రక్షణకై నిఘా వ్యవస్థను పటిష్టం చేయడం కోసం సీసీటీవీ సర్వే లైన్స్ ఏర్పాటు చేసినట్లు , అదే విధంగా విద్యాభ్యాస కార్యక్రమంలో పాల్గొని విద్యార్థులకు దిశా నిర్దేశం చేశారు ప్రతి విద్యార్థి చరవాణిని వదిలి విద్య వైపు దృష్టి పెడుతూ సాంకేతికాన్ని అవసరానికి మించి ఉపయోగించకూడదు అని విద్యార్థి పుస్తకంతోనే బంగారు భవిష్యత్తుకు బాటలు వేస్తారని తెలియజేసి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మండలంలో పదవ తరగతి మొదటి స్థానం 570 మార్కుల ఉత్తీర్ణత సాధించిన గొడుగు భావన కు ఎస్సై చేతుల మీదుగా చిరు సన్మానం బహుకరిచడం



జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాల గౌడ్,జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సీనియర్ ఉపాధ్యాయులు నరేందర్ రెడ్డి, ప్రాథమిక పాఠశాల మరియు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు,గ్రామ పంచాయతీ సెక్రటరీ బాలరాజు,వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ కొమ్ముల నర్సింహం ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థి నాయకుడు చంద్రశేఖర్ యాదవ్,మాజీ సర్పంచ్ చెప్పాల గంగాధర్ మాజీ ఎంపీటీసీ బర్ల తిరుపతి,విద్యార్థుల తల్లిదండ్రులు మరియు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# లబ్ధిదారులకు నూతన రేషన్ కార్డులు

## ఇందిరమ్మ ఇళ్ల పట్టాలను పంపిణీ చేసిన ఎమ్మెల్యే విజయరమణ





**ఓదెల తెలంగాణ తేజ న్యూస్ జూన్ 18**
పెద్దపెల్లి జిల్లా :ఓదెల మండలంలోని :రూపు నారాయణపేట గ్రామంలో 33 మంది లబ్ధిదారులకు రేషన్ కార్డులు మరియు 22 మంది ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు ఇళ్ల పట్టాలను అందజేసి నూతన ఇందిరమ్మ ఇండ్లకు ముగ్గులు పోసిన గౌరవ పెద్దపల్లి శాసనసభ్యులు విజయరమణ అనంతరం ఓదెల మండలం పోత్కపల్లి గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు స్థానిక నాయ కులతో కలిసి శంకుస్థాపనలు మరియు ప్రారంభోత్సవాలు చేసి తదుపరి ఇందిరమ్మ ఇండ్ల నూతన నిర్మాణాలకు ముగ్గులు పోసి లబ్ధిదారులకు పట్టాలను గౌరవ ఎమ్మెల్యే విజయ రమణ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక తహసీల్దార్ దీరజ్ , ప్రభుత్వ అధికారులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు మరియు మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు, యూత్ కాంగ్రెస్ నాయకులు మరియు తదితరులు పాల్గొన్నారు.

## కన్నుల పండుగగా శ్రీ పంచముఖ ఆంజనేయస్వామి దేవాలయ వార్షికోత్సవ వేడుకలు



తేజ న్యూస్ జూన్ 18( కరీంనగర్) తిమ్మాపూర్ మండలం అలుగునూర్ పరిధిలోని శ్రీ వెంకటేశ్వర కాలనీలో గల శ్రీ పంచముఖ ఆంజనేయస్వామి, శ్రీరామ సాయి , శ్రీ సంతాన నాగేంద్ర స్వామి దేవాలయ 14వ వార్షికోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా, కన్నుల పండుగ జరిగాయి. వేద పండితులు శ్రీ తిరునగిరి వెంకటాద్రి స్వామి, శ్రీ తిరునగిరి చక్రధర స్వామి ల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు , అభిషేకం , హోమ కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. అనంతరం అన్నప్రసాద వితరణ చేపట్టారు. ఈ కార్యక్రమంలో శ్రీ పంచముఖ ఆంజనేయస్వామి ధర్మకర్తల సేవా సమితి అధ్యక్షులు చిందం నరసయ్య, దేవాలయ కమిటీ బాధ్యులు గడప శేఖర్, సిరిపురం శ్రీనివాస్, సల్ల మల్లేశం, ఐతం వెంకన్న, బండి కుమార్, నూనె మధు , కొట్టాల శ్రీనివాస్ , వరాల నరసింగం, వకుళభరణం శ్రీనివాస్, బూట్ల కరుణాకర్, నారాయణ , సుధాకర్ రెడ్డి, రాజిరెడ్డి, చిందం అంజి , కొత్తూరి శ్రీనివాస్, జంగపల్లి వినయ్, ప్రశాంత్, స్వామి, రమేష్, వెంకటేష్ తదితరులతోపాటు శ్రీ వెంకటేశ్వర కాలనీ మహిళలు , అశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# సేవ సుపరి పాలనా వికసిత్ భారత్

### జిల్లా నాయకులు లిజగన్, ప్రభాకర్ రెడ్డి,





వికారాబాద్ జిల్లా జూన్ 18 తెలంగాణ తేజ న్యూస్: నవాబ్ పేట్ మండల కేంద్రంలో బూత్ నంబర్ 14,15 కార్యకర్తలతో, నాయకులతో కలిసి ఈ రోజు జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాలలో మరియు ప్రభుత్వ హాస్పిటల్ ప్రాంగణంలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించి 11 సంవత్సరాలనుండి కేంద్ర ప్రభుత్వ పథకాలు ప్రతి పౌరుడికి చేరాయి అని గ్రామాలలో అభివృద్ధి కార్యక్రమం పూర్తిగా కేంద్ర ప్రభుత్వ నిధులతో జరిగింది అని వికసిత్ భారత్ 2047 లక్ష్యాలను వివరించారు??అలాగే మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి అధికారులతో చర్చించి అక్కడ ఉన్న సమస్యల గురించి రాబోవు వర్షాకాలపు వైరల్ వ్యాధులకు సంబంధించి ఏర్పాట్ల గురించి ఆరా తీయగా వైద్య అధికారులు ఇప్పటివరకు ఒకటి కూడా డెంగ్యూ- మలేరియా లాంటి వైరల్ ఫీవర్ తో ఒక్క కేసు కూడా నమోదు కాలేదని, వర్షాకాలానికి సంబంధించి తగు జాగ్రత్తలు తీసుకుంటున్నామని అన్ని ఏర్పాటు చేశామని చెప్పారు, తదుపరి రోగులతో మాట్లాడి అక్కడ సిబ్బంది వారిని ఆదరిస్తున్న తీరును తెలుసుకోవడం జరిగిందిఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి సార జగన్, జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ ప్రభాకర్ రెడ్డి, మండల నాయకులు నరసింహులు, లక్ష్మణ్, శివ ప్రభు, మణికంఠ రెడ్డి , రామ్ రెడ్డి, మహేందర్ రెడ్డి, ఆంజనేయులు తదితర నాయకులు పాల్గొన్నారు.

### 80 కోట్ల రూపాయలతో నూతనంగా నిర్మించిబోయే

# హై లెవల్ వంతెన శంకుస్థాపన

### గౌరవ పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణా రావు





ఓదెల తెలంగాణ తేజ న్యూస్ 18 పెద్దపెల్లి జిల్లా :ఓదెల మండలంలోని :రూపు నారాయణపేట గ్రామంలోని మానేరు వాగుపై హై లెవల్ వంతెన కొరకు 2024 డిసెంబర్ 4 తేదీన పెద్దపల్లి నియోజకవర్గానికి యువ వికాసం నిరుద్యోగ విజయోత్సవ సభకు ముఖ్య అతిథిగా విచ్చేసిన గౌరవ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు శ్రీ. రేవంత్ రెడ్డి రూ. 80 కోట్ల రూపాయల నిధులతో జీవో విడుదల చేసిన నేపథ్యంలో తన పట్టుదలతో టెండర్ పూర్తి చేసుకున్న హై లెవల్ వంతెన నిర్మాణానికి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష తో మరియు స్థానిక నాయకులతో కలిసి శంకుస్థాపన చేసిన గౌరవ పెద్దపల్లి శాసనసభ్యులు శ్రీ. చింతకుంట విజయరమణ రావు

**పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు మాట్లాడుతూ....**

ఓదెల మండల ప్రజల చిరకాల ఆకాంక్ష రూపు నారాయణపేట వద్ద మానేరు నది పై హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణ పనులను ప్రజా ప్రభుత్వం ప్రారంభించనుందని అన్నారు. 40 గ్రామాల ప్రజలకు ఈ వంతెన చాలా ఉపయోగ పడుతుందని, వరంగల్ వెళ్లేందుకు 20 కిలో మీటర్ల దూరం తగ్గిపోతుందని, అత్యంత ప్రాధాన్యత అంశంగా ఈ బ్రిడ్జి నిర్మాణాన్ని పరిగణించాలని అన్నారు. ప్రజలకు లాభం జరుగుతుందో ఆలోచించి కలెక్టర్ అద్భుతం గా పని చేస్తున్నారని ఎమ్మెల్యే ప్రశంసించారు. ఓదెల ప్రాంతం చివరి ఆయకట్టు ప్రాంతమని, సాగు నీరు అందదని అన్నారు. ఇసుక రీచ్ లో నుంచి ఎట్టి పరిస్థితుల్లో ఇసుక తీసెందుకు అనుమతించవద్దని అన్నారు. రూపు నారాయణపేట రీచ్ తప్ప గతంలో మిగిలిన అన్ని రీచ్ లలో ఇసుక తీశారని, ఇసుక తీసిన చోట పొలాలు ఎండి పోయాయని మా దగ్గర ఎండి పోలేదని అన్నారు. ప్రజలలో చైతన్యం రావాలని, మన ప్రాంతం సాగునీరు త్రాగు నీటికి ఇబ్బందే లేకుండా ఉండాలంటే ఇసుక తీసుకుని వెళ్ళవద్దని అన్నారు. సన్న వడ్లకు వానాకా లంలో 1100 కోట్ల బోనస్ వేస్తే ఒక పెద్దపల్లి నియోజకవర్గానికి మాత్రమే 60 కోట్ల బోనస్ ప్రభుత్వం చెల్లించింద‍ని, యాసంగి లో మరో 31 కోట్ల రూపాయలు త్వరలో జమ అవుతాయని అన్నారు. గతంలో దసరా వరకు వడ్ల పైసలు జమ కాకపోయేవని, నేడు 48 గంటల్లో రైతులకు ఖాతాలో పంట డబ్బులు జమ అవుతున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కుటుంబ సభ్యులు, ప్రభుత్వ అధికారులు, రోడ్లు మరియు భవనాల శాఖ అధికారులు, స్థానిక తహసీల్దార్, ఎంపీడీవోలు, వ్యవసాయ మార్కెట్ చైర్మన్లు, సింగిల్ విండో చైర్మన్లు, డైరెక్టర్లు, గ్రామ ప్రజలు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, కాంగ్రెస్ అనుబంధ సంఘాల నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు మరియు తదితరులు పాల్గొన్నారు

## నామాని లాసుమక్క ఆఖరి మజిలీ యాత్రకు సహాయం చేసిన సేవా స్ఫూర్తి ఫౌండేషన్ సభ్యులు చింతల భాస్కర్ రావు

తెలంగాణ తేజ జూన్ - 18పెద్దపల్లి ప్రతినిధి



రామగుండం కార్పొరేషన్ పరిధి లోని రెండోవ డివిజన్ ఇందిరమ్మ కాలనీకి చెందిన 70 సంవత్సరాల నామాని లాసుమక్క మంగళ వారం రాత్రి గుండె పోటుతో మరణించినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. మృతురాలికి ఒక కొడుకు ఉన్నట్టు తెలిసినది. బుధవారం రోజున అంత్యక్రియలు జరుగుతుండగా సహాయం కోసం సేవా స్ఫూర్తి ఫౌండేషన్ అధ్యక్షులు మడిపెల్లి మల్లేష్ ను ఆశ్రయించగా బాధిత కుటుంబానికి చింతల భాస్కర్ రావు సహాకారంతో నామాని లాసుమక్క అంత్యక్రియలకు కావలసిన పాడే సామాన్లు మృతురాలి ఇంటి వద్దకు పంపించినట్లు ఫౌండేషన్ అధ్యక్షులు మడిపెల్లి మల్లేష్ తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తాను చేస్తున్న సేవా కార్యక్రమంలో తన వంతు సహాయం అందిస్తూ తనను ముందు నడిపిస్తున్న చింతల భాస్కర్ రావు గతంలో కూడా వారి తండ్రి వెంకటేశ్వర రావు జ్ఞాపకార్థం ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ కు వచ్చే పేషెంట్ల కుటుంబాలకు కూర్చోవడానికి బెంచీలు ఏర్పాటు జరిగినదని రామగుండం ఎమ్మార్వో ఆఫీస్ లో కూడా బెంచీలు ఏర్పాటు చేసి ప్రజలకు ఉపయోగపడే కార్యక్రమాలు చేస్తున్న భాస్కర్ రావు ఇతరులకు ఆదర్శమని ఇప్పటి వరకు అనేక కార్యక్రమాలలో పాల్గొంటున్నా సోదర సమానులు చింతల భాస్కర్ రావు కు బాధితుల అందరి తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నానని మడిపెల్లి మల్లేష్ అన్నారు. నామాని లాసుమక్క కుటుంబం ఆర్థికంగా కష్టకాలంలో ఉన్న సమయంలో అండగా నిలిచిన చింతల భాస్కర్ రావు మరియు మడిపెల్లి మల్లేష్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నావ ఎనిమృతురాలు నామాని లాసుమక్క కుటుంబ సభ్యులు తెలిపారు.

## ప్రాతినిధ్య సంఘం ప్రతినిధులతో ఏరియా స్థాయి నిర్మాణాత్మక సమావేశం



రామగిరి తెలంగాణ తేజ :01

రామగుండం-3, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియాలో ప్రాతినిధ్య సంఘం అయినటువంటి సింగరేణి కోల్ మైన్స్ లేబర్ యూనియన్ ప్రతినిధులతో బుదవారం జి.యం. కార్యాలయంలో ఏరియా స్థాయి నిర్మాణాత్మక సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో భాగంగా ఏరియాకు సంబంధించిన పలు అంశాలపై రామగుండం-3, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వరరావుతో ప్రాతినిధ్య సంఘం ఏరియా ఉపాధ్యక్షులు కోట రవీందర్ రెడ్డి, ఇతర సభ్యులు చర్చించారు. ఈ సమావేశంలో జి.యం. కార్యాలయానికి వివిధ పనుల నిమిత్తం వచ్చే ఉద్యోగుల కోసం విశ్రాంతి గది నిర్మించడం, రాణి రుద్రమదేవి క్రీడా ప్రాంగణంలోని యోగా మందిరానికి ఓవర్ హెడ్ ట్యాంక్ ఏర్పాటుచేయడం, వ్యాయామశాలలో ఫ్యాన్లు ఏర్పాటు చేయడం, వ్యాయామ పరికరాలను మరమ్మతు చేయించడం, 2024-25 ఆర్థిక సంవత్సరంలో లక్ష్యాన్ని సాధించినందుకు గాను ఏరియా ఉద్యోగులకు మిఠాయి పొట్లాలు ఇవ్వడం, గతంలో మాదిరిగానే ఉద్యోగులకు సి.యం.పి.ఎఫ్. చిట్టీలు అందించడం, అడ్రియాల లాంగ్ వాల్ గనిలో ఉన్న సర్వెన్ జనరల్ అసిస్టెంట్ ఉద్యోగులను ఆర్జీ-3 ఏరియాకు పంపించడం, స్టోర్ కీపర్ టెక్నీషియన్, రికార్డు అసిస్టెంట్, ఆఫీస్ అటెండెంట్, ఫ్యూన్ పోస్టులను భర్తీ చేయడం, ఉపరితల గని క్వారీలో విధులు నిర్వహిస్తున్న మహిళా ఉద్యోగులకు మొబైల్ మరుగుదొడ్లను ఏర్పాటు చేయడం, మహిళా ఉద్యోగుల పిల్లల కోసం ఏర్పాటు చేసినటువంటి శిశు సంరక్షణా కేంద్రంలో పనిచేస్తున్న ఆయాకు పెండింగ్లో ఉన్న జీతం ఇవ్వడం, సెక్యూరిటీ కార్యాలయం, డిస్ట్రిబ్యూషన్ పాయిం ట్, చెక్ పోస్ట్ లలో కిటికీలు, కుర్చీలు, బెంచీలు ఏర్పాటు చేయడం, రాణి రుద్రమదేవి క్రీడా ప్రాంగణంలో పడమర వైపు కాలువ నిర్మించడం, లాంటి అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా జి.యం. కొలిపాక నాగేశ్వరరావు మాట్లాడుతూ ఏరియా పరిధిలో ఉన్న సమస్యలను సంబంధిత అధికారుల ద్వారా వివరాలను సేకరించి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని అన్నారు. అదేవిధంగా కార్పోరేట్ కార్యాలయ పరిధిలో ఉన్న సమస్యలను సంబంధిత ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు. ఈ సమావేశంలో స్ట్రక్చరల్ కమిటీ సభ్యులు సాయికృష్ణ, శ్రీనివాస్ రావు, టి.మల్లిక, ఏరియా ఇంజినీర్ వై.వి.శేఖరబాబు, ఎస్వోటుజియం యం. రామ్మోహన్, ప్రాజెక్ట్ ఆఫీసర్లుసి. హెచ్.వెంకటరమణ, జె.రాజశేఖర్, విభాగాధిపతులు కె.చంద్రశేఖర్, బి.సుదర్శనం, బి.రాజేంద్రకుమార్, కాశీవిశ్వేశ్వరరావు, అధికారులు పాల్గొన్నారు.

## వార్షిక తనిఖీలలో భాగంగా పెద్దపల్లి పోలీస్ స్టేషన్ సర్కిల్ ఆఫీస్ తనిఖీ

### ప్రో యాక్టివ్ పోలీసింగ్ ను పటిష్టంగా అమలు చేయాలి రామగుండం పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా



తెలంగాణ తేజ జూన్ - 18పెద్దపల్లి ప్రతినిధి

ప్రో - యాక్టివ్ పోలీసింగ్ ను పటిష్టంగా అమలు చేయడం ద్వారా నేరాలు జరగక ముందే అడ్డుకట్ట వేయాలని పోలీస్ కమీషనర్ తెలిపారు. వార్షిక తనిఖీల్లో భాగంగా బుధవారం పెద్దపల్లి జోన్ పెద్దపల్లి పోలీస్ స్టేషన్ ను రామగుండం పోలీస్ కమీషనర్ తనిఖీ చేశారు. పోలీస్ స్టేషన్ కు చేరుకున్న పోలీస్ కమీషనర్ కు పోలీస్ అధికారులు పుష్పగుచ్చా లను అందజేసి స్వాగతం పలికారు. ముందుగా పోలీస్ కమీషనర్ స్టేషన్ పరిసరాలను పరిశీలించిన అనంతరం సిబ్బందితో పోలీస్ కమీషనర్ మాట్లాడారు. ఈ తనిఖీల్లో భాగంగా పోలీస్ కమీషనర్ స్టేషన్ రిసెప్షన్ సిబ్బంది పని తీరును పరిశీలించడంతో పాటు వచ్చిన ఫిర్యాదుల పై ఎలాంటి చర్యలు తీసుకోవడం జరిగినదని పోలీస్ కమీషనర్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. అలాగే పెండింగ్ కేసులు, నిందితుల అరెస్ట్, రౌడీ షీటర్ల వివరాలు, రోడ్డు ప్రమాదాల నివారణకు తీసుకుంటున్న చర్యలు కోర్ట్ లో పెండింగ్ లో వున్న కేసులు, వాటికి సంబందించిన దర్యాప్తు వివరాలను పోలీస్ కమీషనర్ స్టేషన్ సబ్ ఇన్స్ స్పెక్టరు ను అడిగి తెలుసుకున్నారు. అలాగే స్టేషన్ లో నిర్వహిస్తున్న పలు రకాల రికార్డులను పోలీస్ కమీషనర్ పరిశీలించారు. అనంతరం పోలీస్ కమీషనర్ మాట్లాడుతూ పోలీస్ స్టేషన్లలో దీర్ఘకాలికంగా పెండింగ్ లో ఉన్న కేసుల పై ప్రత్యేక దృష్టి సారించి, వాటిని త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. తరచుగా నేరాలకు పాల్పడే వారి నేరచరిత్ర ఆధారంగా రౌడీషీట్, సస్పెక్ట్ షీట్లతో పాటు పీడీ యాక్ట్ కింద కేసులు నమోదు చేయాలని ఆదేశించారు. ప్రో - యాక్టివ్ పోలీసింగ్ ను పటిష్టంగా అమలు చేయడం ద్వారా నేరాలు జరగక ముందే అడ్డుకట్ట వేయాలని సూచించారు. రాత్రి వేళల్లో వాహన తనిఖీలు ముమ్మరం చేయాలని రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, హాట్ స్పాట్లను గుర్తించి ఇతర ప్రభుత్వ శాఖల అధికారులతో కలసి రోడ్డు ప్రమాదాల నివారణ చర్యలు చేపట్టాలని సి పి సూచించారు. పోలీస్ స్టేషన్ అధికారులు, సిబ్బంది మర్యాద పూర్వకంగా ప్రవర్తించాలని, సమస్యతో పోలీస్ స్టేషన్ కు వచ్చే ఫిర్యాదుదారులకు సమస్య పరిష్కారం అవుతుందనే నమ్మకాన్ని వారిలో కలిగించాలి. ఫిర్యాదు వచ్చి వెంటనే స్పందించాలని, ప్రజలకు పోలీసులపై వున్న నమ్మకానికి తగ్గట్టుగానే పోలీసులు నిజాయితీ తో పనిచేయాలని పోలీస్ కమీషనర్ తెలిపారు. అలాగే పెద్దపల్లి సీఐ ఆఫీస్ తనిఖీ లో భాగంగా అండర్ ఇన్వెస్టిగేషన్ లో ఉన్న సిడి ఫైల్స్ ను, పెండింగ్ ట్రాయల్లో ఉన్న సిడి ఫైళ్లను, గ్రేవ్ కేసెస్ లలో ఉన్న సిడి ఫైళ్లను పరిశీలించారు. నేరా పరిశోధన దర్యాప్తు లో క్వాలిటీ ఆఫ్ ఇన్వెస్టిగేషన్ ఉండాలి సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించాలని, నేరాలు నియంత్రణకు ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు. చివరగా పోలీస్ కమీషనర్ చేతుల మీదుగా పోలీస్ స్టేషన్ ఆవరణలో మొక్కను నాటారు. ఈ తనిఖీల్లో ఏసిపి జి. కృష్ణ, పెద్దపల్లి సర్కిల్ ఇన్స్ స్పెక్టర్ ప్రవీణ్ కుమార్, పెద్దపల్లి ఎస్ఐ లక్ష్మణ్ రావు తో పాటు, సిసి హరీష్, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.